సూర్య
దినపత్రిక
మంగళవారం 05 డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# మిచౌంగు.. బీభత్సం

**నెల్లూరు ,మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను నెల్లూరు జిల్లా లో బీభత్సం సృష్టిస్తోంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు భయాందోళనలు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు అత్యవసర పరిస్థితులను సైతం వాయిదా వేసుకుని నివాసాలకే పరిమితమయ్యారు. ఎటు చూసినా నల్లని మబ్బు కముకుంది. దీంతో పగలే రాత్రిని తలపిస్తోంది. ఇక రహదారులన్నీ మోకాలు లోతు నీటితో చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించాయి. నెల్లూరు నగరం నీటిలో తేలాడినట్లు కనిపిస్తోంది. డ్రైనేజీ కాలువలు అన్ని పొంగి పొర్లుతున్నాయి.



నగరంలోని ప్రధాన అండర్ బ బ్రిడ్జిలలో పెద్ద ఎత్తున నీరు చేరింది. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోయాయి. ముఖ్యంగా నెల్లూరు శివారు ప్రాంతాలన్నీ భారీగా దెబ్బతిన్నాయి. ఎటు చూసినా వర్షపు నీరుతో కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాల ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**- ప్రమాదంలో ..పల్లెలు**

ఎడతెరిపిలేని భారీ వర్షాలకు పల్లెలన్నీ ప్రమాదంలో పడ్డాయి. ఎక్కడ బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అనేక ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో కంటిమీద కునుకు లేకుండా జీవిస్తున్నారు. ఒకపక్క వర్షం.. మరో ప్రక్క ఈదురు గాలులకు పెద్ద ఎత్తున చెట్లు నేలకొరిగాయి. కొన్ని చెట్లు రోడ్లపై పడగా, మరికొన్ని నివాసాలపై పడడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఇటీవల చోటు చేసుకోలేదు. తుఫాను మంగళ వారం కూడా కొనసాగుతుందని అధికారులు హెచ్చరించడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

**- సహాయక చర్యల కోసం... ఎదురుచూపులు**

జిల్లాలోని అనేక ప్రాంతాలు చిగురుటాకులా వణికి పోతున్నాయి. కూలి నాలి చేసుకుని జీవించే ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాలకు అధికారుల సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో ఎటు కదిలే పరిస్థితి లేదు. దీంతో అర్ధాకులతో అనేకమంది ప్రజలు అల్లాడుతున్నారు.

**- సహాయక చర్యల్లో, మంత్రి, ఎంపీ ,ఎమ్మెల్యేలు**

తుఫాను నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు ఎంపీ, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. అనేక ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

- ◆ భారీ వర్షాలతో అతలాకుతలం
- ◆ రాకపోకల బంద్... జనజీవనం అస్తవ్యస్తం
- ◆ కృష్ణపట్నం పోర్టులో 10 వ నంబర్ ప్రమాద హెచ్చరిక
- ◆ సహాయం కోసం ఎదురుచూస్తున్న.. లోతట్టు ప్రాంత ప్రజలు
- ◆ సహాయక చర్యల్లో.. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

# ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు



... అత్యవసరమైతేనే బయటికి రండి
... లోతట్టు ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించండి
... వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

2

- రైతులు ధైర్యంగా పంటలు వేయండి
- జిల్లా రైతంగంకు సాగునీరు విడుదలపై అధికారులతో ఎంపీ ఆదాల సమీక్ష
- మంత్రి కాకాని, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమైన ఎంపీ
- కనుపూరు కెనాల్,ఎన్ టి ఎస్ ద్వారా రైతాంగంకు సాగునీరు విడుదలపై సమీక్ష

# నెల్లూరు చెరువుకు త్రాగునీరు అవసరాల కోసం నీటి విడుదలకు చర్యలు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** సోమశిల నుండి కనుపూరు కెనాల్ ద్వారా రైతాంగంకు సాగునీరు విడుదలకు సంబంధించి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో సమావేశమై జిల్లా ఇరిగేషన్ శాఖ

మిగతా 2లో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలి- ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.**

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో భారీ వర్షాల పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలి– జిల్లా ఎస్పీ డా. కె. తిరుమలేశ్వర రెడ్డి తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిచౌంగ్ తుఫాన్ కారణంగా ముమ్మరంగా సహాయక చర్యలు నెల్లూరు పోలీసులు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను ఆరా తీస్తూ, రెవెన్యూ,



మిగతా 2లో

# నెల్లూరు చెరువుకు త్రాగునీరు అవసరాల కోసం నీటి విడుదలకు చర్యలు



అధికారులతో సమీక్షించారు. సోమవారం నెల్లూరులోని డైకాస్ రోడ్డులోని మంత్రి కాకాని క్యాంపు కార్యాల యంలో సాగునీరు విడుదలకు సంబంధించన పరిస్థితులను అధికారులతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చర్చించారు. జిల్లా రైతాంగంకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగునీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. సోమశిల నుండి రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఎంపీ ఆదాల మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారులతో రైతంగంకు సాగునీరు విడుదలపై సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లా రైతాంగం పంటలో వేసుకునేందుకు అవసరమైన మేరకు సాగునీరు విడుదలకు అవసరమైన అన్ని చర్యలను తక్షణమే చేపట్టాలని ఎంపీ ఆదాల అధికారులకు సూచించారు. సోమశిల నుండి కనుపూరు కెనాల్ ద్వారా సాగునీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. గడచిన 15 రోజుల నుండి సోమశిల ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేయకపోవడంతో మరో ఆరేడు టీఎంసీల వరకు నీరు అదనంగా చేరిందని ఎంపీ ఆదాల తెలిపారు. గతంలో వర్షాలు రానిపక్షంలో సాగునీరు విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపిన నేపథ్యంలో ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా భగవంతుడు దయవల్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువుల్లో రెండు టీఎంసిల వరకు నీరు చేరిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. కనుపూరు కెనాల్ క్రింద ఇప్పటికే రైతులు నారుమడులు వేసుకొని నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరో రెండు నెలల వరకు సాగునీరు చెరువుల్లో చేరిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సరే రైతులకు సాగునీరు అవసరమైనచో వెంటనే అధికారులు గుర్తించి సత్వరమే సాగునీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. కనుపూరు కెనాల్, ఎన్ టి ఎస్ ద్వారా రైతులకు అవసరమైన మరో రెండు టీఎంసీల నీరును విడుదల చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించిన అనంతరం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో కలిసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా నెల్లూరు చెరువుకు తాగునీటి అవసరాల కోసం కూడా నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు జిల్లా రైతాంగంకు అవసరమైన రెండున్నర టీఎంసీ నీరు నిలువ ఉందని అధికారులు ఇచ్చిన సమాచార మేరకు జిల్లా రైతాంగం ఎటువంటి భయాందోళనకులోను కాకుండా ధైర్యంగా పంటలు వేసుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. రైతాంగంను అన్నివిధాల ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడు కూడా నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమక్షిస్తూ రైతులకు మేలు జరిగే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఇరిగేషన్ శాఖ యస్ ఈ, ఈఈ, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు డాక్టర్ షేక్ సత్తార్, తాళ్లూరు అవినాష్, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జిల్లా పార్టీ ఈసీ మెంబర్ సిహెచ్ సూరిబాబు, నాయకులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, తురక సూరిబాబు, కొండేటి శివారెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, జి వెంకటేశ్వర్లునాయుడు, అజీజ్, గోపి అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మీచౌంగ్ తుఫాన్ నేపధ్యంలో జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై సోమవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా ఎస్.పి తిరుమలేశ్వర రెడ్డి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల వారీగా చేపడుతున్న, చేపట్టవలసిన ఏర్పాట్లు, చర్యలపై సమీక్షించి, పలు సూచనలు, ఆదేశాలు జారీచేయడమైనది. ఈ సంధర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపైఅధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న సహాయ, పునరావాస చర్యలపై మంత్రి సంతృప్తిని వ్యక్తం చేస్తూ మిచౌంగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ల తో రెండు విడతలుగా సమావేశమై తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా దిశానిర్దేశం చేశారన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రజలు ఆందోళన పడరాదని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దని ఈ సంధర్భంగా మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించడంతో పాటు వారికి త్రాగునీరు, భోజన వసతి కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి పునరావాస కేంద్రంలో వైద్య బృందం వుండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో సైతం గ్రామ సచివాలయ వ్యవస్థ పనిచేస్తున్నందున అన్నీ శాఖలకు చెందిన గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ, తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు అన్నీ అవసరమైన సహాయక, పునరావాస చర్యలు పటిష్టంగా చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

# కొత్తపేట గిరిజన కాలనీకి మినరల్ వాటర్ ఏర్పాటు.

## వైసీపీ కన్వీనర్ పి. హరినాథ్ రెడ్డి



**ఓజిలి సూర్య మేజర్ న్యూస్** మిచౌంగ్ తుఫాను కారణంగా పు న్నే పల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపేట గిరిజనకాలనీ వాసులకు మండల వైసిపి కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సోమవారం నాడు మినరల్ వాటర్ ను సరఫరా చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట గిరిజన కాలనీ వాసులు కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డికి, ఎంపీడీవో రజినీకాంత్ కు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలోఈవో పి ఆర్ డి మోహన్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ చందు, పంచాయతీ కార్యదర్శులు రేణుక, అనిల్ ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఎడితెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముంపు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించడడం, జలపాతం, తీర్థాలు, డ్యామ్ ల వద్ద పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి, ఎక్కడ కూడా ప్రాణ,ఆస్థి నష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈదురు గాలులకు రోడ్లపై విరిగిపడే చెట్లను, కరెంట్ స్తంభాలను వెంటనే తొలగించి, రవాణా వ్యవస్థకు, ప్రయాణాలకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపడుతున్నారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలి. సముద్రతీర ప్రాంతాలకు, బీచ్ లకు ఎవరికీ ప్రవేశం లేదు. పర్యాటకులకు, భక్తులకు సముద్రతీరా ప్రాంతానికి వెళ్లడం తీవ్ర తుఫాను కారణంగా నిషేధం అని తెలిపారు. ప్రయాణించేందుకు అనువుకాని మార్గాలలో, నీట మునిగిన రహదారుల వద్ద పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి, రహదారులను మూసివేసి, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు తెలియని ప్రాంతాలలో నీటి క్రింద మ్యాన్ హెూల్ ఉండవచ్చు, కావున నడిచి వెళ్లే వారు, వాహన దారులు, రోడ్డు యొక్క పరిస్థితిని అంచనా వేస్తూ జాగ్రత్తగా వెళ్లాలి. లైఫ్ జాకెట్స్, లైఫ్ బోట్, రోప్స్ తో పోలీసులు, మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గజ ఈతగాళ్లను సిద్ధం చేసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొని సహాయక చర్యలు అందించడానికి ప్రత్యేక పోలీస్ బలగాలు, బృందాలు సర్వసన్నద్ధం అన్నారు. తుఫాన్ కారణంగా ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ – 100 లేదా ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్: 9392903413 కు సమాచారం తెలపాలని, జిల్లా పోలీస్ యంత్రాగం 24%ఇ%7 అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## మిచౌంగ్‌లి తుఫాను తీవ్రత ప్రజలు అర్దం చేసుకొని అప్రమత్తం గా ఉండాలి:

## తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎస్ఐ ఆదిలక్ష్మి

**ఓజిలి సూర్య మేజర్** తిరుపతి జిల్లా ఓజిలి మండలం లో అన్ని గ్రామాలను రెవెన్యూ, పోలీస్ వ్యవస్థ లు మిచౌంగ్ తుఫాన్ తీవ్రత ను అంచనా వేసి లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పించడం లో, చెట్లు విరిగి పడిన వాటిని స్థానికులతో చర్చించి ప్రజలకు రవాణా మార్గం లో అసౌకర్యం కలగకుండా చేయడం, వంతెనలు, కాలువలు, చెరువులు తెగిన చోట ప్రజలను అప్రమత్తం గా ఉండాలని చూచించారు.

## కృష్ణపట్నం పోర్ట్ లో పదో నెంబర్ ప్రమాదపు హెచ్చరిక జారీ.

## వరి పొలాలు, వేరుశనగ పంటలు.



**ముత్తుకూరు, డిసెంబర్ 2( మేజర్ న్యూస్)** తుఫాను బీభత్సంగా ఉంది. కృష్ణపట్నం పోర్టు నందు ప్రభుత్వ శాఖ అధికారులు పదో నెంబర్ ప్రమాదపు హెచ్చరిక జారీ జెండాను ఎగరవేశారు . దీంతో తుఫాను బీభత్సం ఏవిధంగా ఉంటుందో అర్థమవుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు . ఈ నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతం అల్లకల్లోలంగా మారింది. సముద్రపు కెరటాలు ఎగిసిపడుతున్నాయి. తీర ప్రాంత గ్రామాలు జల ప్రళయంలో చిరుకున్నాయి. వరి పంట పొలాలు, వేరుశనగ పంటలు నీట మునిగినాయి. ఎటు వైపు చూసిన జలప్రళయంగా ఉంది. కాలవలు వాగులు భారీ వర్షాలతో నిండుకున్నాయి. వల్లూరు చెరువు వెంబడి ఉన్నటువంటి బండ్లపాలెం దళితవాడ నివాస గృహాలు కొంతమేరకు నీట మునిగి ఉన్నాయి. తీర ప్రాంత గ్రామాల్లోని గిరిజన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. అదేవిధంగా నాయకులు వారందరికీ భోజన సదుపాయాన్ని కల్పించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ శాఖల అధికారులు స్పందిస్తూ తుఫాను పరిస్థితి సమీక్షిస్తూ జాగ్రత్త తీసుకుంటున్నారు.

సూర్య

మంగళవారం 05 డిసెంబర్2023

## తుఫాన్ కారణంగా సముద్ర తీరప్రాంతాల్లో పర్యటించిన పసుపులేటి బృందం.



**కావలి మేజర్ న్యూస్ :**తుఫాన్ కారణంగా తీరప్రాంతాల్లో ప్రమాదాలకు గురవుతారని వారికి ఏమైనా అవసరతలు ఉంటాయని అక్కడ ప్రాంతం ప్రజలు ముంపు గురవుతారని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పిఎస్సార్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు సోమవారం తీరప్రాంతాల్లో ఈ బృందం పర్యటించింది. అక్కడ పరిస్థితులను ప్రజలను అవసరతలను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఏ అవసరత వచ్చినప్పటికీ మేమున్నాం అనే భరోసా కల్పిస్తూ ప్రజలకు ధైర్యంగా నిలబడుతున్న పసుపులేటి బృందానికి అక్కడి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పసుపులేటి బృందం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. గ్రామాల్లో అవసరమైతే తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు వెళ్లాలని అక్కడ అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, మత్స్యకారులు బోట్లను, వలలను తుఫాన్ కారణంగా నష్టపోకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు.

## తుఫాన్ సందర్భంగా కావలి రూరల్ మండలంలో పర్యటన.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో తీర ప్రాంతాల్లో పర్యటించిన కావలి శాసనసభ్యులు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కే తిరుమలేశ్వర్ రెడ్డి అడిషనల్ ఎస్పీ షాముండేశ్వరి దేవి కావలి డిఎస్పి వెంకటరమణ అక్కడి ప్రాంతాలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా సముద్రంలోకి వేటకి ఎవరు వెళ్ళద్దని అక్కడ బోట్లు వలలు జాగ్రత్త పరుచుకోవాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వారిని సూచించారు. వారికి కావలసిన సదుపాయాలు కల్పించాలని కింద సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎక్కడ కూడా తుఫాను ప్రభావం వల్ల ప్రమాదాలు జరగకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నామని తీసుకుంటున్నామని వారు తెలిపారు.

## గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని నడుమూరు నందు వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవేరులకు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలను జరిపించి ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా స్వామివారిని దేవేరులను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి ఆయన కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు

# సముద్రతీర ప్రాంత గ్రామాల్లో పర్యటించిన టీం పసుపులేటి.



**బోగోలు మేజర్ న్యూస్:-**తుఫాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో పసుపులేటి సుధాకర్ టీమ్ సభ్యులు కావలి నియోజకవర్గం పరిధిలోని బోగోలు మండలంలోని తాటిచెట్ల పాలెం, కొత్త బంగారుపాలెం, పాత బంగారుపాలెం, జువ్వలదిన్నె తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించి అక్కడి మత్స్యకారులతో ప్రజలతో మాట్లాడి తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షం వస్తుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు.ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా టీం పసుపులేటి దృష్టికి తీసుకురావాలని సూచించారు. భారీ వర్షం నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మత్స్యకారులు తమ బోట్లను వలలను జాగ్రత్తగ పరుచుకోవాలి సూచించారు. తుఫాన్ ప్రభావం వల్ల అసౌకర్యం కలిగితే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, పీట్ల ప్రతీష్, ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముంపు వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సిబ్బంది





**కావలి మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా తుఫాన్ హెచ్చరిక సందర్భంగా కావలి పట్టణంలో ముంపు ప్రాంతాల నివసిస్తున్న పేద గిరిజనులు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు ఆ విధంగానే సోమవారం మందాడి చెరువు క్రింద పూరి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద గిరిజనుల వద్దకు వెళ్లి అక్కడ వారి నివసిస్తున్న గుడిసెలను ఖాళీ చేయించి అక్కడ గిరిజనులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు అనంతరం వారికి కావలసిన ఆహారము అన్న పానీయాలు సమకూర్చవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు తుఫాన్ కారణంగా కావలి పట్టణంలో ఎక్కడ కూడా ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల ఉన్న నివసిస్తున్న ప్రతి ఒక్కరు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కావలి డి ఈ సాయిరాం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మృతిక దినోత్సవ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు



**వింజమూరు మేజర్ న్యూస్** ప్రపంచ మృతిక దినోత్సవ సందర్భంగా వింజమూరులోని వ్యవసాయ అభివృద్ధి శాఖ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వై రామకృష్ణ రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉండాలంటే వారి భూములు సురక్షితంగా ఉండాలని ఎలాంటి కలుషితం లేకుండా భూములను కాపాడుకోవాలని తెలిపారు నేల కలుషితమైతే పంటలు సరిగా పండవని అప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు కావున రైతులు తమ భూములు చెడిపోకుండా అనవసరమైన వ్యర్థ పదార్థాలను భూమిలోకి వేయకుండా విషపూరితమైనటువంటి పదార్థాలు భూమిలోకి రాకుండా చూసుకోవాలన్నారు విచ్చలవిడిగా రసాయన పదార్థాలను వాడడం వల్ల కూడా భూమి కలుషితమవుతుందని అప్పుడు రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు కావున రైతులు ఆలోచిస్తూ తమ పంటలను రసాయనిక పదార్థాలను వాడకుండా సేంద్రియ ఎరువులను వాడుకుంటూ ఇటు పంటను అటు భూమిని కాపాడుకోవాలన్నారు లేని ఎడల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు రైతులు సాగు చేస్తున్న పంటలను వారి భూముల పరిస్థితిని అర్థం చేసుకొని రసాయనకు ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వాడుకోవాలని అన్నారు అప్పుడే భూములు రసారవంతమై పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు ఏది ఎలా ఉన్నా రైతుల తమ భూములను కాలుష్యం కాకుండా చూసుకోవలసిన బాధ్యత వారిదే అన్నారు

# స్వర్ణముఖిని పరిశీలించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లావాకాడులో తుఫాను భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను సోమవారం తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పరిశీలించారు.జోరు వర్షం తుఫాను గాలిని సైతం లెక్కచేయకుండా ఆయన వాకాడు వద్ద స్వర్ణముఖి నది కోళ పొర్లు కట్టలను బ్యారేజీ నీటి ప్రవాహాన్ని బ్యారేజీ గేట్లను పరిశీలించారు. మ్యారేజ్ నీటి సామర్థ్యతను, బ్యారేజీ ఇన్ఫ్లో , అవుట్ ఫ్లో వివరాలను బ్యారేజీ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.తన స్వగ్రామమైన వాకాడులో మునిగిన వరి పొలాలను పూర్తిగా నిండిపోయిన వాకాడు చెరువును, సచివాలయం-1 ఆవరణలో పడిపోయిన చెట్లను నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. స్వర్ణముఖి నదిలో ఏర్పాటు చేసి ఉన్న స్మశాన దహన వాటికను కూడా ఆయన పరిశీలించారు. ఆయన వెంట వాకాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ సుబ్బరాయుడు తదితరులున్నారు.

# నక్కల కాలువ వరద నీరు పరిశీలించిన మంత్రి కాకాణి.

### పూడికతీత తీయడం వల్ల ఎంతో ప్రయోజనమన్న మంత్రి.



**ముత్తుకూరు, డిసెంబర్ 3( మేజర్ న్యూస్)** నక్కల కాలువను సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. రైతుల విజ్ఞప్తి మేరకు మంత్రి ఈ కాలువను అభివృద్ధి చేశారు. చాలాకాలంగా ఈ కాలువనుపూడిక తీత తీయకపోవడం వల్ల రైతులు పొలాల్లో ఉన్నటువంటి వరద నీరు తగ్గక ఇబ్బందులు పడే తరుణంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి ఈ కాలువను బాగు చేయించగా ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా వరదనీరుప్రవాహం ఏ విధంగా ఉంది అనే విషయాలపై సమగ్రంగా తెలుసుకునేందుకు రైతుతో కలిసి ఆయన ఈ కాలువను సందర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంతో పాటు నెల్లూరు రూరల్ మండలం పరిధిలో ఉన్నటువంటి మెట్ట , మగాణిపొలాల వరద నీరు ఈ కాలువ ద్వారా సముద్రంలోకి వెళుతూ ఉండడాన్ని మంత్రి గమనించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. నక్కల కాలువ వరద నీరు ప్రవాహం సామర్థ్యం 7000క్యూసెక్కులు కాగా 6000 క్యూసెక్కులు వరద నీరు సముద్రానికి వదిలామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులకు ఎంతో చేసామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కాలవను బాగు చేయడం వల్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని రైతుల కూడా అదే విధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి , మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్ధన్ రెడ్డి, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

### వృద్ధులకు సర్పంచ్ దుప్పట్లు పంపిణీ





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** మర్రిపాడు మండలం కేతిగుంట లో సోమవారం పేదలకు, వృద్ధులకు ఆ గ్రామ సర్పంచ్ నాగేళ్ల హరితేజ దుప్పట్లు పంపిణీ చేశారు. యువకుడు, విద్యావంతుడు అయిన హరితేజ సామాజిక స్పృహ కలిగి తన పంచాయతీలో అందరికీ అండగా ఉంటూ పేదలకు చేయుతనిస్తుంటారు. ప్రస్తుతం తీవ్రంగా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా చలిగాలులు వీస్తుండగా గమనించిన హరితేజ స్వంత నిధులతో దుప్పట్లు సమాకూర్చి గ్రామంలోని పేదలకు, వృద్ధులకు పంపిణీ చేశారు. వారంతా సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు హరితేజ సేవానిరతిని గ్రామస్తులు కొనియాడారు.కేతిగుంట పంచాయతీ లో తుఫాన్ దృష్ట్యా వయోవృద్ధులకు, నిరుపేదలు ఇబ్బందిపడుతుండడంతో తనవంతుగా వారికి దుప్పట్లు పంపిణీ చేశానని సర్పంచ్ నాగేళ్ల హరితేజ పేర్కొన్నారు.

# ఉజ్వల పథకం అమలుపై ప్రశ్నించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఢిల్లీలోని పార్లమెంటులో ప్రారంభమైన శీతాకాల సమావేశాలకు సోమవారం హాజరయ్యారు. సమావేశాల తొలిరోజే పలు అంశాలపై ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉజ్వల పథకం కింద ఇచ్చిన ఎల్పిజి కనెక్షన్ల వివరాలపై ఆయన ప్రశ్నించారు. ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద ప్రభుత్వం రూ.200 సబ్సిడీని ఇస్తోంది వాస్తవం కాదా?, సబ్సిడీ కారణంగా తలసరి వినియోగం 2019-20 లో 3 సిలిండర్ల నుంచి ప్రస్తుతం 4 సిలిండర్లకు పెరిగింది నిజమేనా?, వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం సబ్సిడీని రూ.400కి పెంచడాన్ని కూడా పరిశీలిస్తుందా? వంటి అంశాలపై సమాచారం రాబట్టారు. ఈ ప్రశ్నలకు కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ సహాయమంత్రి శ్రీ రామేశ్వర్ తేలి సమాధానమిచ్చారు. 31.10. 2023 నాటికి, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద 5.57 లక్షల క్రియాశీల %ూ+% కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. పిఎంయువై వినియోగదారులకు ఎల్పిజిని మరింత సరసమైనదిగా చేయడానికి మరియు స్థిరమైన వినియోగాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం 12 సిలిండర్ల వరకు 14.2 కిలోల సిలిండర్‌కు రూ. 200 సబ్సిడీ ఇచ్చిందన్నారు. అనంతరం అక్టోబర్ 2023 నుంచి సబ్సిడీని 14.2 కిలోల సిలిండర్‌కు 300కు పెంచిందని వివరించారు. తలసరి వినియోగం 2019-20 ఆర్థిక సంవత్సరంలో 3.01 రీఫిల్స్ నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరానికి 3.71 రీఫిల్స్ కు చేరుకుందని వివరించారు. అలాగే రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తొలిగా.. సత్వర నీటిపారుదల ప్రయోజనం కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం 105 ప్రాజెక్టులను గుర్తించడం వాస్తవమేనా?, అలా అయితే, ఆ 105 ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ నుండి గుర్తించబడిన ప్రాజెక్టుల వివరాలు, వాటిని అందించిన ఆర్థిక సహాయం, ప్రతి ప్రాజెక్ట్ పని పురోగతి స్థితి, ప్రాజెక్టుల వారీగా అదనపు నీటిపారుదల ప్రయోజనాల లక్ష్యం, ఇప్పటివరకు సాధించిన ప్రగతి వంటి వివరాలపై ప్రశ్నలు వేశారు. ఈ ప్రశ్నలకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు లిఖితపూర్వకంగా సమాధానం అందించారు



# ఆత్మకూరులో ఓ మోస్తరు వర్షం



### - ఈదురు గాలులు, కమ్ముకున్న చీకట్లు

### -జనజీవనం అస్తవ్యస్తం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో సోమవారం వై మోటారు వర్షం కురవగా పగలంతా ఆకాశం తీవ్రంగా మేఘావృతమై చీకట్లు కమ్ముకొని పెద్దగా ఈదురుగాలులతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. తుఫాన్ ప్రభావంతో నాలుగు రోజులుగా ఓ మోస్తరు వర్షం కురుస్తుండగా సోమవారం తీవ్ర ప్రభావం చూపింది. రైతులు సంతోషపడుతుండగా సాధారణ ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. చిరు వ్యాపారులు ఇళ్లకే పరిమితమయ్యారు.రోడ్లు జలమయం అయ్యాయి. సైడ్ కాలువల్లో నీరు నిల్వ చేరాయి. దోమలు విపరీతంగా పెరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. సాయంత్రం మాత్రం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.మరో రెండు రోజులు భారీ వర్షాలు అని హెచ్చరికలుండగా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. సోమవారం ఉదయం డివిజన్లోని సీతారామాపురం మండలంలో 1.6మి. మీ, మధ్యాహ్నం 12కు 1.0మి. మీ, 3గంటలకు 1.6 మీమీ వర్షపాతం నమోదైంది. ఉదయగిరి మండలంలో 10, 5.2, 1.0 మి. మీ, మర్రిపాడు మండలంలో 3.8, 2.2, 2.6 మీమీ, ఆత్మకూరు మండలంలో 9.4, 8.8, 5.2 మీమీ, ఏ ఎస్ పేట మండలంలో 10.2, 2.8, 6.6 మీమీ, సంగం మండలంలో 21.8, 10.2, 3.4 మీమీ, చేజర్ల మండలంలో 5.4, 3.2, 1.0 మీమీ, అనంతసాగరం మండలంలో 7.2, 4.0, 1.2 మీమీ, కలువాయి మండలంలో 7.2, 6.0, 2.2 మీమీ వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావం తొ మరో రెండు రోజులు భారీ వర్షాలు అని చెబుతుండడంతో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాల్సి ఉంది.



# ఎస్టీ కాలనీవాసులను అప్రమత్తం చేసిన డాక్టర్ శ్రావణ్

### -150 మందికి భోజన వసతి

### -అత్యవసరమైతే పునరావాస కేంద్రానికి తరలిం పు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మోడల్ ఎస్టీ కాలనీ చెరువు కట్టను ఆనుకుని ఉండడంతో తుఫాను వర్షాలతో వారందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక అభిరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ ఎం. డి డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ రెడ్డి సూచించారు.

సోమవారం మోడల్ ఎస్టీ కాలనీని సందర్శించి కాలనీవాసులతో ఆయన మాట్లాడారు. పూరిగుడిసెల్లో నివాసముండే వారు వర్షాలతో భోజనం వండుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే 150 మందికి ఆయన స్వంత నిధులతో భోజన వసతి కల్పించారు. రాత్రికి కూడా భోజనం అందచేస్తామని ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదంటూ వారికి తెలిపారు.వర్షాలు అధికంగా కురిసి కాలనీలో నీళ్లు చేరితే పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి గిరిజన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అభిరామ్ హాస్పెటల్ పి ఆర్ వో మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# 70 మంది గిరిజనులను సురక్షిత భవనంలోకి తరలింపు





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు ఎస్ టి కాలనీ లోఉన్న 70 మంది ని సురక్షిత భవనం లోకి తరలించారు. ఈ కాలనీ లో పలువురు గుడిసెల్లో నివాసాలుండగా తుఫాన్ ప్రభావంతో వర్షాలు అధికంగా కురుస్తున్నందున వారి ఇళ్లలోకి నీరు ప్రవేశించాయి. సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు ఆర్డీవో కె. మధులత హుటాహుటిన ఆ కాలనీకి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే 70మంది గిరిజనులను అక్కడే సురక్షిత పక్కా భవనమైన అంగన్వాడీ సెంటర్ కు తరలించారు. ఆమె స్వయంగా దగ్గరుండి వారిని తరలించారు. ఆమె ఇల్లిల్లు తిరిగి పరిశీలిస్తూ చంటి బిడ్డ వానకు తడుస్తుండగా ఆర్డీవో తాను వినియోగిస్తున్న గొడుగును ఆ చిన్నారికి వేసి మానవత్వం చూపారు. అక్కడ ఆ పరిస్థితిని చూసిన వారంతా ఆర్డీవో మానవత్వాన్ని కొనియాడారు. అంగన్వాడి భవనానికి తరలించిన వారికి అన్నీ వసతులు కల్పిస్తామని ఆర్డీవో మధులత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ పై అప్రమత్తంగా ఉండండి

### - ఎమ్మెల్యే మేకపాటి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను కారణంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులకు సహయ సహకారాలు అందించవలసినదిగా ఆయన కార్యాలయం ప్రతినిధులు కోరారు. పెన్నా పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన సహాయ సహాకారాలు అందించవలసినదిగా కోరారు. తుఫాను వల్ల ఏమైనా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో అధ్జకారులు, తాము ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూం నెం. : 1077ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయము కంట్రోల్ రూం నెం : 9100948215ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము, నెల్లూరు : 6281505768ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము, ఆత్మకూరు : 8331817569 నెంబర్ లకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

## సమాచారమిస్తే సాయమందిస్తాం...

**ఉదయగిరి మేజర్ న్యూస్.** తుపాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమకు సమాచారం అందిస్తే తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నియోజకవర్గ టీడీపీ నాయకులు, కాకర్ల ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వింజమూరులోని తమ క్యాంపు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 9408990899, 7674008870 - అనే నంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# బిక్కుబిక్కుమంటున్న మార్లగుంట

# యానాదులు..... దయనీస్థితిలో వసతులు






**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలి మండల కేంద్రానికి కూతవేటు దూరం నేషనల్ హైవే 565 ఆనుకుని మార్ల గుంట యానాదులు జీవిస్తున్న కాలనీవాసులు పరిస్థితి అత్యంత దయనీయ పరిస్థితిలో ఉండడం పాలకులు, ప్రభుత్వ విధానాలకు సజీవ సాక్ష్యంగా ఉంది. సుమారు 40 కుటుంబాలు యానాదులు పూరి గుడిసెల్లో జీవిస్తున్నారు. అధికారులు చుట్టూ తిరిగి వారి కాళ్లు ఏళ్ళు పట్టుకుంటే విద్యుత్తు,నీటివస్తే మాత్రం కల్పించారు, వారు జీవిస్తున్న గుడిసెలకు పొజిషన్ సర్టిఫికేట్ లేనందువలన పక్క గృహాలు మంజూరు కాకపోవడంతో మట్టి బాటలు, చుట్టూరా నీరు, ముళ్ల పొదలు విష సర్పల మధ్య జీవిస్తూ పూట గడవని స్థితిలో యారాదుల జీవితం పరిశీలిస్తే ప్రతి ఒక్కరికి హృదయం చలించక మానదు. వర్షానికి గాలులకు వారుంటున్న తాటాకు గుడిసెలు తల దాచుకోవడానికి ఉన్నాయి. స్థానిక యానాది కులానికి చెందిన చెంచు కృష్ణ మాట్లాడుతూ మాకు ఎవరు దిక్కులేరని, స్థానిక నాయకులకు మేము వేసే ఓట్లు మాత్రం అవసరం, మా కాలనీకి రోడ్లు, పక్క గృహాలు, మురుగుకాలువలు తదితర వసతులు మాత్రం వారికి పట్టవు, ఎన్నో దపాలు అధికారులకు మా సమస్యలు విన్నవించుకున్న పరిష్కరిస్తామన్న వారే గాని మాపై దయసుపేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. చల్ల యానాద కుటుంబానికి చెందిన ప్రసాద్ మాట్లాడుతూ మాకు ఎలాంటి జీవనాధారం లేదని చేపలు పట్టుకోవడం, చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుని అవే జీవనాధారంగా బ్రతుకుతున్నామని ఇలాంటి తుఫాను వర్షాలు ఉన్నప్పుడు పస్తులతోనే రోజులు గడుపుతామన్నారు. మమ్ములను ఎవరైనా ఆదుకుంటారన్న ఆశతో ఎదురు చూస్తున్నామని మా సమస్యలు పరిష్కారం కోసం ఎవరిని అడగాలా ఎవరి దగ్గరికి వెళ్ళాలా అనే విషయాలు కూడా మాకు తెలియదని కన్నీరు పెట్టుకున్నాడు. ఇదే పరిస్థితి దక్కిలి గ్రామానికి సమీపంలో క్రొత్తగా నిర్మించిన నరస నాయుడు పల్లి దళిత కాలనీ పరిస్థితి కూడా అత్యంత దయని స్థితిలో ఉంది, గత ప్రభుత్వ హయాంలో కాలనీ ఇల్లు నిర్మించుకున్నామని అంతకుమించి ఎలాంటి సౌకర్యాలు లేరందువలన తీవ్ర అలసటట్లు గురవుతున్నట్లు వారు ఆవేదన చెందుతున్నారు. ఇదే పరిస్థితి మండలంలో అనేక గ్రామాల్లో దళితులు గిరిజనులు జీవిస్తున్న కాలనీలో సరైన సౌకర్యాలు లేక ఆ ప్రజలునరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు పాలకులు వస్తున్నారు పోతున్నారు గాని మా బ్రతుకులు మారడం లేదని వారు మాట్లాడుతున్నారు. చాలావరకు అభివృద్ధి అంటే గ్రామాలు మాత్రమే అనేవారు అక్కడ జీవిస్తున్న దళిత గిరిజన కాలనీలాపై అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం వారికి ఓట్లు వేసి యంత్రాలుగా కనబడుతున్నాము మనుషులుగా మమ్మల్ని చూడటం లేదని పాలకులు ప్రభుత్వ తిరును ఆ జాతుల్లో చదువుకున్న కొందరు విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు. దళిత గిరిజన కాలనీల సైతం గ్రామాలల తీరుగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజాస్వామానికి నిదర్శనం అన్నారు.

# ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్న వైసిపి నాయకులు.



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు లో తుఫాను కారుణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ఆదేశాల మేరకు నగర నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, కార్యకర్తలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకుని వారికి కావలసిన అల్పాహారం, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల చిన్న చిన్న కాలువలలో డ్రైనేజీలలోని మురుగునీరు, చెత్తాచెదారాలు బయటకు వస్తుండడంతో పారిశుద్ధ్య సిబ్బందితో పూడికతీత పనులు చేయించారు. అలాగే వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లల్లో ఉన్న వారిని స్థానిక మున్సిపల్ హై స్కూల్స్ కు తరలించి వారికి కావలసిన ఏర్పాట్లు చేశారు. వర్షాలలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రాకూడదని ప్రజలందరినీ అప్రమత్తం చేశారు.

# గుంతల రోడ్డుతో ప్రయాణికులకు ఇబ్బందులు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు చాకలకొండ ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సుమారు కొద్ది సంవత్సరాలుగా ఈ రోడ్డు పరిస్థితి ఇలానే ఉన్నా పట్టించుకున్న వారు ఎవరూ లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బీసీ కాలనీ నుండి గ్రామాన్ని దాటే వరకు సుమారు అర కిలోమీటర్ల దూరం అంతా గుంతల మయం కావడం తీవ్ర ఇబ్బందికరంగా మారింది ప్రజలు ఆ కొంచెం దూరం వెళ్లడానికి తీవ్ర అసౌకర్యానికిగురవుతున్నారు ఈ మార్గం పలు గ్రామాలను కలుపుతూ వెళుతున్నందున ఆటోలు బైకులు పాఠశాల వాహనాలు దీనికి తోడు క్రషర్ వాహనాలు వెళుతున్నాడంతో చిన్న చిన్నగా ఉన్న గుంటలో మరీ పెద్దవిగా కావడంతో ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కొద్దిపాటి వర్షానికి ఆ గుంటలన్నీ కూడా నిండిపోయి చెరువులు తలపిస్తూ ఎక్కడ గుంట ఉందో కూడా తెలియకుండా ఉన్నందున వాహనాలు పడిపోయే ప్రమాదం ఉంది ఒకే వాహనం పైన భార్యాభర్తలు వెళ్లడం పాఠశాల విద్యార్థులు సైకిల్ పై వెళ్లడం జరుగుతున్నందున గుంత ఎక్కడున్నదో తెలుసుకోలేక పడిపోయిన సంఘటనలు ఉన్నాయి ఈ సంఘటనలో క్షత గాత్రులైన వారు కూడా ఉన్నారు గతంలో కూడా పరిస్థితి ఈ విధంగా ఉంటే గ్రామస్తులు సొంత నిధులను వెచ్చించి ఆ గుంటలను పూడ్చుకున్నారు అయినా పరిస్థితి మళ్ళీ మామూలు స్థితికి చేరింది పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించిన వారు లేరని పలువురు ప్రయాణికులు స్థానికులు వాపోవుతున్నారు ఈ విషయాన్ని సోమవారం కూడా స్థానికులు స్థానిక నేతలు ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీనివాస్ ని కలిసి పరిస్థితిని వివరించగా ఆయన ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని గమనించి తాత్కాలికంగా గుంటల లో నీరు బయటకు వెళ్ళేందుకు వీలుగా ప్రోక్లైన్ ద్వారా గండ్లు ఏర్పాటు చేసి బయటకు తరలించే ప్రయత్నం చేశారు ఏది ఏమైనా శాశ్వత పరిష్కారం కావాలని ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఎన్ రాయుడు భోజనపు గోపి స్థానికులు ఉన్నారు

## ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా

## నల్లగొండ సుజనా



**వింజమూరు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో భాగంగా వింజమూరుకు చెందిన నల్లగొండ సుజన రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆమె తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర కోర్ కమిటీ రాష్ట్ర కమిటీ 26 జిల్లాల కమిటీ సభ్యులు ఆమెకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపినట్లు ఆమె తెలిపారు

# అరవపాలెంలో తుఫాను సహాయక చర్యలు చేపట్టండి: సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి.

### జలదిగ్బంధంలో లోతట్టు ప్రాంతాలు,

### రాకపోకలకు అంతరాయం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** అరవపాలెంలో తుఫాను సహాయక చర్యలు చేపట్టాలని సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి కోరారు. తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అరవపాలెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో స్థానిక దళిత,గిరిజన కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుని,ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు.గున్నాగుంట ఉన్నత పాఠశాల నుండి అరవపాలెం వరకు ప్రదాన రోడ్డుపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయన్నారు.పాత రైతు భరోసా కేంద్రం వద్ద చెట్లు కూలి ప్రహరీ గోడ దెబ్బతిందని,అరవపాలెం నుండి ప్రధాన రహదారి వరకు వెళ్లే మార్గంలో చెట్లు కూలి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పిన ఆయన అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బాధితులకు ఆహారపొట్లాల పంపిణీ.



సమీక్షించిన ఆర్డీఓ శీనానాయక్.

**కావలి మేజర్ న్యూస్:**కావలి ఆర్డీఓ వి కె శీనానాయక్ ఆదేశాల మేరకు కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు తుఫాన్ ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్ భవనంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి రెస్క్యూ శిక్షణ పొందిన సోషల్ ఎమర్జెన్సీ రిలీఫ్ వాలంటీర్స్ బృందాలను అందుబాటులో ఉంచారు. ఈ బృందాలు రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలకు సహకరిస్తాయి. రామమూర్తిపేట పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ నిర్వాసితుల శిబిరంతో పాటు, ఆర్టీసీ బస్టాండ్, ఇతర ప్రాంతాలలో 200 ఆహారపొట్లాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలను ఆర్డీఓ సోమవారం సమీక్షించారు. ఆయన సూచనల మేరకు అత్యవసర వైద్య బృందాన్ని కూడా సిద్దపరిచారు. ఈ కార్యక్రమాలలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, హరినారాపరెడ్డి, సెర్వ్ బృంద సభ్యులు నయీమ్, రాజశేఖర్, బాలాజీ, సాయికుమార్, మున్సిపల్ డిఇ సాయిరాం, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, శాంతినగర్ వార్డ్ సచివాలయ కార్యదర్శి రమేష్, పరశు మురళి తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో గ్రామాలు,ఇళ్లల్లోకి నీరు చేరి ఇక్కట్లు.

### రాకపోకలకు అంతరాయం.

### నేలకొరిగిన చెట్లు,విద్యుత్ స్తంభాలు.

### అధికారుల తుఫాను సహాయక చర్యలపై పలువురు హర్షం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** మిచౌంగ్ తుఫాను కారణంగా గత రెండు రోజుల నుండి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు చిట్టమూరు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. చెట్లు,విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.పలు కాలనీలు ఆదివారం అర్ధరాత్రి నుండి జలదిగ్బంధంలోనే ఉన్నాయి. వరద నీరు పోటెత్తడంతో గ్రామాల్లోని అంతర్గత రహదారులు వాగులు తలపించేలా ప్రవహించాయి. నివేశన గృహాల్లోకి వరద నీరు చేరడంతో నిత్యవసర వస్తువులు,గృహోపకరణాలు నీట మునిగి ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. మండలంలోని ఎల్లశిరిలో నెలకున్న పరిస్థితులపై స్థానిక వీఆర్వో కోటయ్య వెంటనే స్పందించి పునరావాస ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వ పాఠశాలలో తల దాచుకునేందుకు చర్యలు తీసుకున్నారు.సోమవారం రాత్రి మంగళవారం ఉదయం వరకు తుఫాను ప్రమాదం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. చిట్టమూరు,ఎల్లసిరి మార్గమధ్యంలో నేలకొరిగిన చెట్లుతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో స్థానిక ఎస్సై కామినేని గోపి,ఈఓపిఆర్డీ మనోహర్ గౌడ్,స్థానిక అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.తుఫాను ప్రభావంతో జలదిగ్బంధంలో చిక్కుకున్న లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటించి మరిన్ని చర్యలు చేపట్టి,వరద నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను నష్ట నివారణా చర్యల్లో భాగంగా ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని పలువురు కోరారు.

## గండిపాళెం

## జలాశయగేట్ల పరిశీలన

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం జలాశయ క్రష్ గే ట్ల ను సోమవారం జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున జలాశయానికి పైతట్టు ప్రాంతాల నుంచి వరద వచ్చే అవకాశముందన్నారు. అందులో భాగంగా క్రష్ గేట్లను పరిశీలించి అవి సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని ట్రయల్ చూడడం జరిగిందన్నారు. జలాశయం' పూర్తి సామర్థ్యం 35 అడుగులు కాగా ప్రస్తుతం 8 అడుగుల మేర నీరు ఉందన్నారు.
సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు. సలహాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సురేష్, వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయక చర్యల్లో పంచాయతీ కార్యదర్శి చైతన్య



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, ఏరూరు గ్రామంలోని గిరిజన కాలనీలో తుఫాన్ సహాయక చర్యలలో భాగంగా సోమవారం ఏరూరు పంచాయతీ కార్యదర్శి చైతన్య మరియు ఇంజినీర్ అసిస్టెంట్ లక్ష్మణ్ లు ఇంటికి తిరిగి మౌలిక వసతులకు ఏమైనా ఇబ్బంది పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు.ఇంకా కొంత మంది బియ్యం కావాలని అడగగా పై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.మీకు తుఫాన్ వల్ల ఏదైనా ఇబ్బంది ఎదురైతే మేము అందుబాటులో ఉంటామని అధైర్య పడవద్దని తెలిపారు.

### విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండండి...

### విద్యుత్ శాఖ ఏడి. శీనయ్య...



**సంగం. మేజర్ న్యూస్.**సంగం సబ్ స్టేషన్లో విద్యుత్ శాఖ ఏడి శీనయ్య సిబ్బందికి తుఫాన్ పై పలు సూచనలు సలహాలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.తుఫాన్ గాలులకు ఇప్పటికే పలు ప్రాంతాల్లో గాలులకు పడిపోయిన విద్యుత్ స్తంభాలను,తీగలను తమ సిబ్బంది మరమ్మతులు చేశారని అన్నారు.విద్యుత్ శాఖ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి స్తంభాలను ,విద్యుత్ తీగలను మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు.ప్రజలు తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కరెంట్ స్తంభాలను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గ్రామాల్లో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తమ కాల్ సెంటర్లకు కానీ తమ సబ్ స్టేషన్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### సుడిగాలి పర్యటన చేసిన తాసిల్దార్ నాగరాజు...



**సంగం.మేజర్ న్యూస్.**బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో సంగం మండలంలో అధికారులు తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో గోపి, ఎస్సై నాగార్జున రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలో లోతట్టు ప్రాంతమైన కోలగట్ల గ్రామంలో వారు పర్యటించారు..గ్రామంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలను పరిశీలించి. ప్రజలకు తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని వారికి సూచించారు. సంఘం మండలం అన్నారెడ్డి పాలెం ఎస్టీ కాలనీ ను ఎంపీడీవో గోపి సందర్శించారు. కాలనీలో ఉన్న 15 ఎస్టీ కుటుంబాలకు తుఫాన్ పట్ల అవగాహన కల్పించి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా అప్పారావు సి కేంద్రంలో ఎస్టీ కుటుంబాలకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రజలందరూ ఎవరు ఇండ్లల్లో నుంచి ఎవరు బయటకు రావద్దని తెలిపారు.మండలంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండి,లోతట్టు ప్రాంతాలవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు సూచించారు.

# తీరం అల్లకల్లోలం.

- ఎగసిపడుతున్న అలలు.

- ముందుకు చొచ్చుకు వచ్చిన సముద్రం... కొట్టుకుపోయిన భారీ వల

విడవలూరు మేజర్ న్యూస్. మిచౌంగ్ తుఫాన్ అనుకున్న దాని కంటే విడవలూరు మండలం పై తీవ్ర ప్రభావం చూపింది సోమవారం ఉదయం నుంచే ఎడతెర్పులేని భారీ వర్షంతో పాటు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచటంతో మండలంలోని పలుచోట్ల వృక్షాలు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి దీంతో మండలంలోని అన్ని గ్రామాలు అంధకారంలో మునిగిపోయాయి ముఖ్యంగా తీర ప్రాంతమైన రామచంద్రపురం రామతీర్థం ఊటుకూరు గ్రామాలలో సముద్రం అనుకున్న దానికంటే ఎక్కువగా ఐదు నుంచి ఆరు అడుగుల మేర అలలు ఎగసిపడటంతో పాటు దాదాపు 30 నుంచి 50 మీటర్ల ముందుకు సముద్రం చర్చుకు వచ్చింది దీంతో రామచంద్రపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు చేపల వేటకు వినియోగించే ఐలా వల కొట్టుకుపోయింది దీంతో దాదాపు మూడు లక్షల మీద నష్టం వాటిల్లినట్లు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు.



మండలంలోని పలుచోట్ల వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో పాటు పైడేరు కాలువ సమీపంలో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. అంతేకాకుండా ముందస్తుగా మోటార్ల కింద వరినట్లు వేసుకున్న రైతుల పొలాలు నీట మునగటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించడంతోపాటు అవసరమైనచోట ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు

# మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

వైసీపీ సీనియర్ నాయకులు. కే. రఘునాథ్ రెడ్డి...

సంగం.మేజర్ న్యూస్మిచౌంగ్ తుఫాన్ పట్ల సంగం మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైసీపీ సీనియర్ నాయకులు కె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఎంపీపీ కార్యాలయంలో వీడియో తో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ వలన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. దీని ప్రభావంతో ఈదురు గాలులు వీస్తాయని అత్యవసర పరిస్థితులు ఎదురైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని కోరారు. మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అప్రమత్తంగా ఉండండి ముఖ్యంగా రోడ్లపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు జాగ్రత్తలు వహించాలన్నారు. వాగులు వంకలు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ కు సంబంధించినంత వరకూ స్విచ్ ఆన్ చేసే సమయంలో ఎలక్ట్రికల్ పరికరాలను ఉపయోగించే సమయంలో జాగ్రత్తలు పాటించండి, అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా బయటకు వెళ్లదలిస్తే చెట్ల కింద, విద్యుత్ తీగల కింద, శిథిల భవనాలు, బలహీన గోడల చాటున ఉండకూడదన్నారు. ఏలాంటి నష్టం వాటిలిన ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్దంగా ఉందన్నారు. తుఫాన్ వల్ల ఏమైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా కలెక్టర్ కంట్రోల్



రూమ్ 1077, ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి కార్యాలయం,6281505768, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆత్మకూరు,8331817569, ఆర్డీవో,కార్యాలయం,9100948215 నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆత్మకూర్ నియోజకవర్గ ప్రజలు కోసం ఏ ప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. %జ

# తుఫాన్ ధాటికి రోడ్డు కు అడ్డం గా పడిన వృక్షం

రాపూరు మేజర్ న్యూస్:-తుఫాన్ దెబ్బకుసోమవారం తూమయి రోడ్డు పెట్రోల్ బాంక్ సమీపంలో రాపూరు-పొదలకూరు రహదారి పై వృక్షం రోడ్డు కు అడ్డం గా పడింది.ఆ సమయంలో రోడ్డు పై ఎలాంటి వాహనాలు రాకపోవడం తో పెద్ద ప్రమాదమే తప్పింది.రోడ్డు కు అడ్డం గా పడటం వల్లన రాకపోకలకూ అంతరాయం ఏర్పడటం తో ప్రయాణికులు అవస్థలుపడుతున్నారు అనే సమాచారము తెలియడం తో రాపూరు ఎస్.ఐ మాల్యాద్రి తన సిబ్బంది తో సంఘటన స్థలం కు చేరుకొని రాకపోకలకు అంతరాయం లేకుండా జోరు వర్షం లో భయంకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో రోడ్డు కు అడ్డం గా పడి ఉన్న వృక్షమును జె.సి.బి సాయం తో వృక్షం ను తొలగించి రాకపోకలు



పునరుద్దరించినారు.సకాలంలో రాపూరు ఎస్.ఐ స్పందించడం తో పలువురు ప్రయాణీకులు ఎస్.ఐ ని అభినందించారు.

# తుఫాను సహాయక చర్యల్లోనూ ముందుండే వాకాడు ఎంపీడీవో గోపీనాథ్

వాకాడు మేజర్ న్యూస్వాకాడు ఎంపీడీవో తోట గోపీనాథ్ అభివృద్ధి లోనే కాదు, తుఫాను భారీ వర్షాల సహాయక చర్యల్లోనూ పని రాక్షసుడు గా గుర్తింపు పొందుతున్నారు. జిల్లా అధికారులు తుఫాన్ హెచ్చరికలు జారీ చేసినప్పటి నుంచి వాకాడు మండలంలో తుఫాను, భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ బాధితులకు అండగా ఉంటున్నారు అవసరమైన ప్రాంతాల్లో బాధితులకు తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడ వారికి అన్ని సదుపాయాలు అందజేస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎక్కడ ఏ ఇబ్బంది జరిగిన అక్కడికి చేరుకొని బాధితులకు భరోసా కల్పిస్తున్నారు.



# తుఫాన్ దెబ్బకు ఆర్టీసీ బస్సు టాప్ లేచిపోయింది..



పొదలకూరు మేజర్ న్యూస్.. నెల్లూరు నుండి పొదలకూరు కు వస్తున్న ఓ ఆర్టీసీ బస్సు పై కప్పు తుఫాన్ ధాటికి ఎగిరిపోయిన సంఘటన పొదలకూరు లో చోటు చేసుకుంది. భయంకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో కాసేపటి క్రితం నెల్లూరు నుండి పొదలకూరు వైపు వస్తున్న ఓ ఆర్టీసీ బస్సు కాకాని రమణా రెడ్డి గార్డెన్స్ సమీపంలోకి రాగానే ఉన్నపళంగా బస్సు టాప్ గాలికి లేచి నడి రోడ్డున పడింది. ఆ సమయంలో వెనుక నుండి ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ విషయం గమనించని ఆర్టీసీ డ్రైవర్ బస్సును యథావిధిగా ముందుకు తీసుకెళ్లిపోయాడు. సమాచారం అందుకున్న పట్టణ వైసీపీ నాయకులు సోమా భాస్కర్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని జోరు వానలో సైతం ఎవరికి ఇబ్బంది కలగ కూడదనే ఉద్దేశంతో బస్సు టాప్ ను కూలీలను పెట్టించి పక్కకు జరిపించారు. దాంతో పలువురు ప్రయాణీకులు సోమా భాస్కర్ ను అభినందించారు.

## పొంగి ప్రవహిస్తున్న స్వర్ణముఖి

## సముద్రాన్ని తలపిస్తున్న స్వర్ణముఖి బ్యారేజ్



వాకాడు మేజర్ న్యూస్తిరుపతి జిల్లా పరిధిలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది చాలా సంవత్సరాల తర్వాత పొంగి ప్రవహించడం విశేషం. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఏర్పడి తుఫానుగా మారడంతో గత వారం రోజులుగా వర్షాలు పడడంతో స్వర్ణముఖి నది ఎగువ ప్రాంతాలైన రేణిగుంట, శ్రీకాళహస్తి,తదితర ప్రాంతాల నుంచి వరద నీరు స్వర్ణముకి నదిలో ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో వాకాడు వద్ద స్వర్ణముఖి నదిపై నిర్మించిన బ్యారేజ్ కు సంబంధించిన జలాశయం వరద నీటితో నిండిపోవడంతో పది బ్యారేజ్ గేట్లను ఇరిగేషన్ అధికారులు ఎత్తివేశారు దీంతో ఎత్తివేసిన గేట్ల ద్వారా వరద నీరు సముద్రానికి చేరుతుంది. స్వర్ణముకి బ్యారేజీ ఆయకట్టు పరిధిలో ఉన్న దాదాపు పది చెరువులు వరద నీటితో నిండిపోవడంతో బ్యారేజీ వద్ద నుంచి తూపిలి చెరువు రిజర్వాయర్ కు వెళ్లే సప్లై ఛానల్ గేట్లు మూసి వేశారు.వరద నీరు ఇంకా పెరిగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణాపై అవగాహన

ఉదయగిరి మేజర్ న్యూస్.ఉదయగిరి ఆర్టీసీ డిపోలో సోమవారం డ్రైవర్లు,కండక్టర్లకు సీఐ వేల్పుల గిరిబాబు, కోవూరు సెబ్ సీఐ నరహరిలు గంజాయి అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తే వారిపై ప్రత్యేక దృష్టిసారించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేస్తున్న పార్శిళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గంజాయి విక్రయించినా, సేవించినా నేరమని, వారి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబ్ పోలీసు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ ఆదాల విస్తృత పర్యటన

**తీవ్రతుఫాను నేపథ్యంలోనూ**
**కాలనీని సందర్శించిన ఎంపీ ఆదాల**
**అధైర్య పడకండి అండగా ఉంటాను**
**స్థానికులకు ఎంపీ ఆదాల భరోసా...**
**వర్షపునీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి**
**పరిశీలించిన ఎంపీ ఆదాల...**
**వెంటనే ఆక్రమణలను తొలగించాలని**
**అధికారులను ఆదేశించిన ఎంపీ ఆదాల..**
**స్థానికులు సహకరిస్తే వెంటనే**
**ఆక్రమణలు తొలగింపు౹ ఎంపీ ఆదాల..**
**ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా చర్యలు**
**తీసుకుంటామన్న ఎంపీ ఆదాల...**





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 24వ డివిజన్లోని ఇందిరమ్మ కాలనీలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిసోమవారం పర్యటించారు. ఇందిరమ్మ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా స్థానిక కాలనీ వాసులతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. వర్షాలకు ఇళ్లల్లోకి నీళ్లు చేరిన విధానాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వయంగా చూడడం జరిగింది. అయితే డ్రైనేజీ కాలువపై ఆక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే నేడు ఈ పరిస్థితి నెలకొందని వెంటనే ఆక్రమణలు తొలగించి నిలువ చేరిన వర్షపు నీటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని స్థానిక ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. అయితే స్థానికంగా ఉన్న ప్రజలు పూర్తి సహకారం అందిస్తే ఆక్రమణలు తొలగించి ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు భవిష్యత్తులో ఎదురుకాకుండా చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇందిరమ్మ కాలనీ ప్రజలకు తెలియజేశారు. రూరల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో, గ్రామాలలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అవసరమైన సహాయక చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ కాలనీలో నెలకొని ఉన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో స్థానిక డివిజన్ నాయకులు జెసిబిల ద్వారా నీరు వెళ్లేందుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీపీ బీవి రమణారెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డివిజన్ ఇంచార్జీలు ఉడత మురళీ యాదవ్, ఇసనాక సురేంద్రరెడ్డి, నీళ్ల సునీల్ యాదవ్, చిట్టమూరు విష్ణు, వెందోడు రామచంద్రారెడ్డి, రామలింగారెడ్డి జగదీష్ రెడ్డి, క్లస్టర్ 2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు డాక్టర్ షేక్ సత్తార్, తాళ్లూరు అవినాష్, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు, క్లస్టర్ 1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జిల్లా పార్టీ ఈసీ మెంబర్ సిహెచ్ సూరిబాబు, నాయకులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, తురక సూరిబాబు, కొండేటి శివారెడ్డి, వై శ్రీనివాస్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, 24వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు వరప్రసాదీని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నవోదయ స్కూల్

**వింజమూరు మేజర్ న్యూస్** గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించేందుకు వరప్రసాదంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నవోదయ స్కూల్ నిలుస్తుందని పాఠశాల డైరెక్టర్ బదిక సురేందర్ రాజు తెలిపారు సోమవారం వింజమూరు లోని గాయత్రీ నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన నవోదయ స్కూల్ ను వింజమూరు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కావించారు ముందుగా తిరుమల నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు తిరుమల చార్యులు ఈ పాఠశాల కార్యాలయంలో దైవ పూజ గావించి తీర్థప్రసాదములు అందజేశారు జన్మదిన అభివృద్ధి చెంది ప్రకాశవంతంగా వెలుగొందాలని ఆశీర్వదించారు అనంతరం ప్రారంభకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా వింజమూరులో ఇలాంటి పాఠశాలను ప్రారంభించడం హర్షదాయకమని వారు తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో ఉన్న విద్యార్థుల పోటీకి తట్టుకో శక్తి లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు ఇలాంటి ఇబ్బందులను అధిగమించేందుకు మన గ్రామంలో ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాల డైరెక్టర్ సురేంద్ర అభినందనీయుడన్నారు తన పాఠశాలను విద్యార్థుల ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని వారికి తగిన ఉత్తమ విద్యను అందించే విధంగా కృషిచేసి పాఠశాలను అభివృద్ధి పథంలో పయనించే విధంగా చూడాలన్నారు ఎక్కువమంది పేద విద్యార్థులు ఈ ప్రాంతాల్లో ఉన్నారని వారికి నాణ్యమైన విద్యను అందించాలని తద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపాలని వారు కోరుకున్నారు పాఠశాల డైరెక్టర్ సురేంద్ర మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కడా కూడా లేని విధంగా వింజమూరులో ఈ పాఠశాలను స్థాపించానని ఇది కేవలం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని వారి తల్లిదండ్రుల ఆవేదనను గమనించి ఏ విధంగానైనా ఈ ప్రాంత పేద విద్యార్థులలో పోటీ తత్వాన్ని నెలకొల్పేందుకు సమాయత్తమవ్వాలని ఆ తల్లిదండ్రులకు ఒక భరోసా ఇవ్వాలనే సత్సంకల్పంతో ఖర్చుతో కూడిన నవోదయ పాఠశాలను స్థాపించానన్నారు ఈ



పాఠశాల అభివృద్ధికి ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు సహకరిస్తూ పాఠశాల భవిష్యత్తుకు సహాయ సహకారాలు అందించాలన్నారు అదేవిధంగా గత ఫిబ్రవరి నెలలో ఎంసెట్ కోచింగ్ సెంటర్ ను ప్రధానంగా స్థాపించారని ఆ సంస్థలో 110 మంది విద్యార్థులు ప్రవేశం పొంది శిక్షణ పొందారన్నారు వారిలో 104 మంది విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రవేశం పొందిన వారు ఉన్నారని ఇది ఎంతో నాకు గర్వకారణం అన్నారు దీనికి అంతకు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం గ్రామ పెద్దల సహకారం ఎంతగానో ఉందని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ప్రస్తుతం నవోదయ పాఠశాల కూడా విద్యార్థులలోని నైపుణ్యతను వెలికి తీసి వారికి ఉజ్వల భవిష్యత్తును కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని వారి యొక్క జీవితాలకు బంగరు బాటను వేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం అందించాలని అర్థించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తల్లిదండ్రులు రామస్వామి రత్నమ్మ శివరావు అనూష తిరుపాల్ మిత్ర బృందం తదితరులు ఉన్నారు

# తుఫాన్ ప్రభావంతో నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

**- అధికారులను ఆదేశించిన నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి**

**- తుఫాను నేపధ్యంలో ప్రతి అధికారి ప్రజలకి అందుబాటు లో ఉండాలి**



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గం లోని తన కార్యాలయంలో 8 మండలం లోని తహాశీల్దార్, ఎండిఓ, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మండల కేంద్రం లలో ఉండి తమ తమ సిబ్బంది ద్వారా తుఫాను ప్రభావం తగ్గే వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నియోజకవర్గం ప్రజల కి అందుబాటు లో ఉండాలి అని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో నాకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావం పై నిరంతరం పర్యవేక్షణ ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తన దృష్టికి తెస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుంటానని తద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు . మీరు మీ బాధ్యత గా పని చేయండి. నియోజకవర్గం ప్రజల ఎ ఒక్కరికి ఎటువంటి నష్టం వాటిల్లకూడదు అని స్పష్టం చేశారు.

## కావలి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణము మరియు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి నెల్లూరు మరియు రామతీర్థం మధ్యలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ తెలియజేసినారు. కావున తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు తమ వలలను, బోట్లను జాగ్రత్తగా చేసుకొని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు. ఇప్పటికే అధికారులు జిల్లా అధికార యంత్రాంగం ముంపు వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారని, తుఫాను కారణంగా కావలి నియోజకవర్గం మరియు నెల్లూరు జిల్లాలో ఎక్కడ కూడా ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు.

## జడ్పిటిసి రౌతు రామకృష్ణ తన సొంత నిధులతో ఆహారం నిత్యవసర సరుకులు పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామస్తులకు మరియు గిరిజనులకు జడ్పిటిసి రామకృష్ణ ఆహార పొట్లాలు, నిత్యవసర సరుకులను తన సొంత నిధులతో పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా వరద బాధితులకు తాను అండగా ఉంటానని మత్స్యకారులకు, గిరిజనులకు తాము ఉన్నానని భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు వరదలు తగ్గేంత వరకు ఆహారం పంపిణీ చేస్తామని తెలిపారు.